# భూ భారతితో శాశ్వత పరిష్కారం

• మంత్రి జూపల్లి, కలెక్టర్ బదావత్ సంతోష్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు, ఏప్రిల్ 30: రైతుల భూసమస్యల శాశ్వత పరి ష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉప యోగ పడుతుందని భూ స మస్యలను న్యాయంగా పరిష్కరించి జవా బుదారితనాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం గోడౌన్‌లో బుధవారం నిర్వ హించిన భూభారతి చట్టం అవగాహన సద స్సులో వారు పాల్గొని మాట్లా డారు. భూ భారతి చట్టం ద్వారా లావా దేవీల సేవలు రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ నిషేధిత భూములు ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవ లు సులభతరం అవుతుందన్నారు. ధర ణితో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లు గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సర ళంగా ఉండే విధంగా భూభా రతి చట్టాన్ని రూపొందించిందన్నారు. ఈచ ట్టంపై అవగా హన కల్పించడానికి ప్రతి మండలంలో అవగాహన నిర్వ హిస్తున్నామ న్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభా రతి( భూమి హక్కులచట్టం) తీసుకొచ్చిన ట్లు వారు తెలిపారు. ఆర్‌డీవో బన్సీలాల్, తాసీల్దార్ విజయ్‌కుమార్, ఏవో నాగ జ్యోతి, మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, విండో డైరెక్టర్ మహేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

**కొల్లాపూర్‌లో**

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 30: పట్టణ కేంద్రంలో కన్యకాపర మేశ్వరి కల్యాణ మం డపంలో భూ భారతిపై నిర్వ హించిన అవ గాహన సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణా రావు, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి జూపల్లి మాట్లాడుతూ భూ భార తితో భూ వివా దాలకు శాశ్వత పరి ష్కారం లభిస్తుందన్నారు. ప్రతి మండలంలో అవ గా హన సదస్సులు నిర్వహిస్తున్నామన్నా రు. ఆర్డీవో బన్సిలాల్ , తాసీల్దార్ విష్ణువ ర్ధన్ రావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఈజీఎస్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి




ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఈజీఎస్ ఉద్యోగులు

• **ఎంపీడీవోకు ఉద్యోగుల వినతి**

చార కొండ, ఏప్రిల్ 30: ఉపా ధిహామీ పథ కంలో విధులు నిర్వ హిస్తున్న ఉద్యో గులకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఇసాక్‌హు స్సేన్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సం దర్భంగా ఏపీవో లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఉపా ధిహామీ పథకంలో తమతో 18 ఏళ్లుగా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిం చుకుం టుందని, కనీస వేతనాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు. గతంలో ప్రభుత్వం ఎన్నికల ముందు తమకు ఇచ్చిన వాగ్దా నాల ప్రకారం ఉద్యో గులకు పేస్కేల్ ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈసీ రవి, టీఏలు ఎల్లయ్య, అల్లాజి, కంప్యూటర్ ఆపరేటర్లు అబ్దుల్ ఖదర్, వెంక టేశ్వర్‌జీ, ఏఫ్ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 30: ఖరీఫ్ సీజన్‌లో డీలర్లు విత్తనాల అమ్మకంలో నిబంధనలు పాటించాలని ఏవో కృష్ణయ్య అన్నా రు. బుధవారం పట్టణంలోని వర్తక వ్యా పార భవ న్‌లో డీలర్లకు అవగా హన సదస్సు నిర్వహిం చా ఆయన జిల్లా వ్యవ సా యాధికారి చంద్ర శేఖర్ ఆదేశా నుసా రంగా డీలర్లకు పలు సల హాలు సూచనలు చేశారు. రైతులకు అందించాల్సిన పంట పద్ధతుల సమాచార పంపిణీ పురుగుల మందులు వినియో గంపై చర్చించారు. కార్య క్రమంలో ఏవోలు నరేశ్, రమేశ్, మహేశ్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న ఏవో కృష్ణయ్య

# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

ఉప్పునుంతల, ఏప్రిల్ 30: మండలంలోని బుధవారం పౌర హక్కుల దినోత్సం ఘనంగా నిర్వ హించారు. స్థానిక ఆంజ నేయ స్వామి ఆలయంలో దళితులచే ఆలయ ప్రవేశం చేయించారు. ఈ సంద ర్భంగా ఆర్ఐ సుజాత మాట్లాడుతూ.. గ్రామాల్లో అంటరాని తనం నేరమన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీ సులు దళిత నేతలు బాలస్వామి తదిత రులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో దళితులచే ఆలయ ప్రవేశం చేయిస్తున్న అధికారులు

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి



సన్మానిస్తున్న దృశ్యం

కొల్లా పుర్ రూరల్: ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని మండల అభివృద్ధి అధికారి జె భాస్కర్ అన్నారు. బుధ వారం మండల పంచాయతీ అధి కారి కె మనో హర్ పదవి విరమణ కార్య క్రమం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం శేఖర్ గౌడ్ పూలమాల శాలువాతో సన్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఈశ్వరయ్య, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్, ఏపీవో నాగస్వామి పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి..

బిజినేపల్లి, ఏప్రిల్ 30: పెండింగ్ వేత నాలు వెంటనే చెల్లించాలని బుధవారం ఎంపీడీవో కతలప్పకు ఉపా ధిహామీ సిబ్బంది విన తిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. వేతనాలు వెం టనే అందిం చే దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్య క్ర మంలో ఏపీవో మల్లి కార్జున్, టెక్నికల్ అసి స్టెంట్లు, సిబ్బంది ఉన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

కొల్లా పుర్ రూరల్, ఏప్రిల్ 30: భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మం జూరు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణం లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధ వారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గాలివాన బీభత్సం

• పలు చోట్ల పడిపోయిన చెట్లు, తెగిపోయిన విద్యుత్ వైర్లు



సదగోడు ప్రధాన రహదారిలో నేలకొరిగిన చెట్టు

వంగూరు, ఏప్రిల్ 30: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం తీవ్ర మైన గాలితో కూడిన వర్షం కురువడంతో పలు గ్రామాల్లో చెట్లు నేల కొరిగాయి. కొన్ని చోట్ల విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ నిలిచిపో యింది. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవర ణలో గాలి తీవ్రతకు రెండు చెట్లు నేల కొరిగాయి. పలు చోట్ల వరి పంట దెబ్బతింది. మండలంలోని తిప్పారెడ్డిపల్లి, వంగూరు, కోనేటిపూర్, సర్వా డ్డిపల్లి తోపాటు పలు గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు రాలి పోయాయి.

**లింగాలలో మోస్తరు వర్షం**

లింగాల, ఏప్రిల్ 30: మండలంలో బుధవారం ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షం కురి సింది. ఈదురు గాలు లకు అక్కడక్కడ మామిడి కాయలు రాలి పోవడంతో తోట యాజమా నులకు భారీ నష్టం వాటిల్లింది.

ముఖ్యంగా యా సం గిలో సాగుచేసిన వరిపంట కోత దశలో ఉన్నందున కో తకు కొంతమేర ఇబ్బందులు తలెత్తి నట్లు పలు వురు రైతులు ఆందో ళన వ్యక్తం చేశారు.

**ఉప్పునుంతలలో**

ఉప్పునుంతల, ఏప్రిల్ 30: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉప్పునుంతల, పెద్దాపూర్, సద గోడు తదితన గ్రామాల్లో బలంగా వీచిన గాలులకు చేతికి వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మామిడి కాయలు రాలడంతో రైతులు లబోదిబో మంటు న్నారు. ఉప్పునుంతల–సదగోడు ప్రధాన రహదారిపై బ లంగా వీచిన ఈదురుగాలులకు చెట్లు నెలకొరిగాయి. ము ఖ్యంగా ఉప్పునుంతలలో కోతకు వచ్చిన వరిపంటకు భారీ నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మండలంలోని కరెం టు సర ఫరా పూర్తిగా నిలిచి పోయింది. కరెంటు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు.

**చారకొండలో విరిగిపడ్డ విద్యుత్ స్తంభం, ఓ ఇంటిపైకప్పు**

చారకొండ, ఏప్రిల్ 30: మండల కేంద్రంతో పాటు మర్రి పల్లి, తుర్కలపల్లి, శాంతిగూడెం, గోకారం, సిరుసనగండ్ల, చంద్రాయ న్పల్లి తదితర గ్రామాల్లో బుధవారం సాయం త్రం ఈదురుగాలులు, ఉరుము మెరు పులతో కూడిన వర్షం కురిసింది. జూపల్లిలో కురిసిన గాలి వానకు 11కేవీ విద్యుత్ స్తంభం విరిగి పడింది. పలు చోట్ల భారీ చెట్లు విరిగిపడిపో యాయి. అదేవిధంగా గోకారంలో ఎరుకలి పాపయ్య చెంది న ఇంటి రేకుల పైకప్పు విరి గిపడింది. దీంతో ఇంట్లో ఉన్న బియ్యం, బట్టలు తదితర వస్తువులు తడిసిపోయాయి. పలు గ్రామాల్లో విద్యుత్ సర ఫరా నిలిచి పోయాయి

**నల్లమలలో మోస్తరు వర్షం**

అమ్రాబాద్, ఏప్రిల్ 30: మండలంలో బుధవారం మధ్యా హ్నం ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షం కురిసింది. వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉప శమనం కలిగించింది.

**బల్మూర్‌లో..**



జూపల్లిలో వ్యవసాయ పొలంలో విరిగిపడిన విద్యుత్ స్తంభం

బల్మూరు, ఏప్రిల్ 30: మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం అకాల వర్షం, ఈదురు గాలులు రావడంతో వరి పంట తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలి పారు. అచ్చంపేట –నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై చెట్లు విరిగి పడడంతో రాక పోకలకు ఇబ్బంది ఏర్పడింది. ప్రయా ణికులు రోడ్లపై ఉన్న చెట్లు, కొమ్మలను తీసివేశారు.

**పిడుగుపాటుకు 25 గొర్రెలు మృత్యువాత**

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 30: నల్లమల లోతట్టు ప్రాంతం మన్నెవారిపల్లి శివారులో బుధవారం ఈదురుగాలులుతో కురిసిన మోస్తారు వర్షానికి జక్కుల సాయిలుకు చెందిన గొ ర్రెల మందపై పిడుగు పడడంతో 25 మృత్యువాత పడగా మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



చారకొండ: తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో నెలకొరిగిన చెట్టు



ఉప్పునుంతలలో గాలికి నేలకొరిగిన వరి చేను



గోకారంలో ఎగిరిపడిన ఇంటి పైకప్పు

## ప్రభుత్వ భూమిలో కంచె ఏర్పాటు



కడీలు పాతుతున్న మున్సిపల్ సిబ్బంది

కల్వకుర్తి, ఏప్రిల్ 30: పట్టణంలోని 99సర్వే నెంబర్ ప్ర భుత్వ భూమిలో బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కంచెకోసం కడీలు పాతారు. సర్వే నెంబర్ 99లో ఎర్ర కుంట కబ్జాలకు గురవుతుందని వార్తల నేపథ్యంలో రెవె న్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తమ సిబ్బందితో కబ్జా చేసి కట్టిన కట్టడాలను తొలగించా రు. హద్దులు గుర్తించారు. హద్దులు గుర్తించిన నేపథ్యం లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలం చుట్టు కడీలు పాతారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణులు చేప డితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని అధికారులు హెచ్చరించారు.

## పేదల ఆకలి తీర్చడం గొప్ప వరం

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 30: అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడం గొప్పవరంగా భావి స్తున్నట్లు మాజీ ఎంపీపీ సూర్యప్రతా ప్‌గౌడ్ అన్నారు. మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని బుధవారం ఆ యన సందర్శించి నిర్వా హకులను అభినందించారు. పది మందికి ఆకలిని దాహార్తిని తీర్చుతున్న వారికి తన సహ కారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.

# బసవేశ్వరుడితోనే సమాజంలో మార్పు

• ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

నాగర్‌క ర్నూల్/రూరల్, ఏప్రిల్ 30: బసవేశ్వరు డితోనే సమాజంలో మార్పు సంతరించుకుందని, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బస వేశ్వర జయం తి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమా జంలో బసవేశ్వరుడి బోధన వల్ల జరి గిన మార్పులను గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, సంఘం నాయకులు సురేశ్, గిరి జాశంకర్, రాజేశ్‌కుమార్, రాజశేఖర్, మల్లికా ర్జున్, సాంబయ్య, శెట్టిశేఖర్, గంగాధర్, రాజ్‌కుమార్, సూరజ్, కవిత పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు నడుం బిగించాలి



కొట్రలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, ఏప్రిల్ 30: బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయ ణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొట్రలో అంబే ద్కర్ విగ్రహావి ష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ.. పేద, బడుగు, బల హీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో బోర్డు మెంబర్ బాలా జీసింగ్, ఆచారి, ఏవూరి సోమన్న, వెంకటేశ్, రవీందర్‌రావు, మల్లేశ్, వెంకటయ్య ఉన్నారు.

## ఉచితంగా భగవద్గీత పారాయణం

కల్వకుర్తి, ఏప్రిల్ 30: పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వేంక టేశ్వరస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా భగవద్గీత పారాయణం చేస్తున్నారు. వేసవి సెల వులను పురస్కరిం చుకుని ప్రతి రోజు సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు గంట పాటు చిన్నారులకు భగవద్గీత నేర్పిస్తామని నిర్వా హకులు చెప్పారు. కార్య క్రమా నికి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కల్వ మనో హర్, మాజీ ఎంఈఓ కృష్ణయ్య సహకారం అంది స్తున్నారని చెప్పారు.



భగవద్గీత పారాయణంలో చిన్నారులు

# 'పది' ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో కందనూలు ఫస్ట్

నాగర్‌క ర్నూల్, ఏప్రిల్ 30: జిల్లాలో పది ఫలి తాల్లో మరో సారి సత్తాచా టింది. బుధవారం విడుద లైన ఫలితాల్లో విద్యా ర్థులు 96.83 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 13వ స్థానం కైవసం చేసుకుంది. జిల్లాలో వందశాతం పాఠశాల ల్లో ఫలి తాలు సాధించింది. ప్రభుత్వ యాజమాన్య పరి ధిలో 60 పాఠశాలలు, ప్రైవేట్ యాజమాన్యంలోని 40విద్యాసం స్థలు ఇందులో ఉండగా, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి 10 వేల 530 మంది పరీక్షలు రాయగా, 10వేల 196 మంది ఉత్తీర్ణుల య్యారు. అదేవిధంగా జిల్లాలోని 20 కేజీబీవీలలో పదిం టిలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా, మరో 10 శాతం కేజీబీవీలు 98 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించారు.

**పది ఫలితాల్లో తాడూరు విద్యార్థుల ప్రతిభ**

తాడూరు, ఏప్రిల్ 30: మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్న త, రెండు రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 367మంది వి ద్యార్థులు పరీక్షలు రాయగా 350మంది విద్యార్థులు ఉత్తీర్ణ త సాధించారు. మండలంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూర్ గర్ల్స్ తాడూరు పాఠశాలలో ప్రణీత 571 మార్కులు, తేజ స్విని 565 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో జెడ్పీహె చ్‌ఎస్ ఐతోల్‌లో మురళి, కృష్ణ 539మార్కులు, జెడ్పీహె చ్‌ఎస్ మేడిపూర్ రూప 534, సిర్సవాడలో భారతి 531మార్కులు సాధించారు.

**కల్వకుర్తిలో 96శాతం ఉత్తీర్ణత**

కల్వకుర్తి, ఏప్రిల్30: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో పదోతరగతి వార్షిక పరీక్ష ఫలి తాలలో 95శాతం ఉత్తీ ర్ణత సాధించినట్లు ఎంఈవో శంకర్‌నాయక్ బుధవారం తెలి పారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో 748 మందికిగాను 719పాస్‌కాగా 96 శాతం నమో దైంది. మార్చాల జెడ్పీ పాఠ శాల విద్యార్థిని శిరిష 546 మార్కులు, కల్వకుర్తి జెడ్పీ బాలి కలపాఠశాల విద్యార్థిని 544మార్కులు సాధించారు.

**లింగాలలో..**

లింగాల, ఏప్రిల్ 30: బుధవారం వెలువ డిన పది ఫలి తాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో బషీర్‌అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలోని అన్ని పాఠశాలలో వందశాతం ఉత్తీ ర్ణత సాధించినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులకు చెందిన అరుణ్‌కు 545మార్కులు, మహేశ్‌కు 542, ప్రశాం త్‌కు 533, సాయికుమార్, కస్తుర్బాకు చెందిన గాయత్రికి 535 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల, ఏప్రిల్ 30: పది ఫలితాలలో మండలంలో ని వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68 మందిగా ను 68 మంది ఉత్తీర్ణత సాధించారు. జ్యోతిరావ్ పూలే గురు కుల విద్యార్థిని తేజస్వీ 576 సాధించి టాపర్‌గా నిలిచారు.

**పదిలో మెరిసిన నల్లమల విద్యార్థి**

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 30: పట్టణంలోని ఎస్సీ గురుకు లకు చెందిన చారగొండ సాయిబాను ప్రతాప్ 557 మార్కు లు సాధించాడని ప్రిన్సిపాల్ అంజయ్య తెలిపారు. అలాగే మండలంలోని ఐనోల్ బాలికల గిరిజన గురుకు లంలో 79మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సి పాల్ పుష్పలత తెలిపారు. రమావత్ సుమిత్ర 545, మల్లె రక్షిత 544 సాధించగా 19మంది విద్యార్థులు 500 పైగా మా ర్కులు సాధించారని ఆమె తెలిపారు.

**అమ్రాబాద్‌లో..**

అమ్రాబాద్, ఏప్రిల్ 30: మండలంలోని కేజీబీవీలో స్పం దన, మహాలక్ష్మి 533 మార్కులు, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల అమ్రాబాద్‌లో శివాని 511, పల్లవి 505 మా ర్కులు సాధించారు. అలాగే మన్ననూర్‌లో 88శాతం ఉత్తీర్ణ త సాధించినట్లు ఎంఈవో బాలకిషన్ తెలిపారు.

**చారకొండలో 98 శాతం ఉత్తీర్ణత**

చారకొండ, ఏప్రిల్ 30: మండలంలో 98శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో ఝాన్సీరాణి అన్నారు. మండల టా పర్‌గా కేజీబీవీ విద్యార్థిని ఆంగోత్ నందిని 527 మార్కులు సాధించారు. చారకొండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పగ డాల సంతోశ్ 510మార్కులు సాధించారు.

**ఊర్కొండలో..**

ఊర్కొండ, ఏప్రిల్ 30: ఊర్కొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని ఆల 526 మార్కులు సాధిం చారు.



అచ్చంపేట, తేజస్వీ 576



నాగర్‌కర్నూల్ ప్రణీత 571

**కొల్లాపూర్ రూరల్‌లో..**

కొల్లా పుర్ రూరల్, ఏప్రిల్ 30: పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ గాంధీ హైస్కూల్ విద్యార్థి వెంకటేశ్ 572 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్‌గా నిలిచాడు.

**వంగూరులో..**

వంగూరు, ఏప్రిల్ 30: మండలంలో పదోతరగతి పరీక్షలో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో మురళీమో హనాచారి తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 249మంది విద్యార్థులు పరీ క్షకు హాజరు కాగా 238మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మెహజాబీబ్ 523 మార్కులు సాధించింది.

**తిమ్మాజిపేటలో 98.95 శాతం ఉత్తీర్ణత**

తిమ్మాజిపేట, ఏప్రిల్ 30: మండలంలోని పదిలో 98.95 శాతం ఉత్తీర్ణుల య్యారు. పరీక్షలలో మొత్తం 382మంది వి ద్యార్థులు పరీక్షలు రాయగా, 377మంది ఉత్తీర్ణులయ్యారు. మారేపల్లి పాఠశాల విద్యార్థిని అనుష్క 537 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

**మండల టాపర్‌గా విద్యార్థిని శివాణి..**

వెల్దండ, ఏప్రిల్ 30: ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థిని శివాణి 520 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

**బల్మూర్‌లో..**

బల్మూరు, ఏప్రిల్ 30: స్థానిక కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణ సాధించారు. నందిని 537, నందిని 531, మల్లిక 530మా ర్కులు సాధించారు. మొత్తం కేజీబీవీలో 44పాస్ అయినట్లు ఎస్‌వో లలిత తెలిపారు. కొండనాగుల ఎస్టీ వసతిగృహంలో 57మంది కి 57మంది ఉత్తీర్ణత సాధించి రిత్విక్ 576, అరున్ 561 మార్కులు సాధించారు.

## ఉరేసుకొని యువకుడు బలవన్మరణం

చారకొండ, ఏప్రిల్ 30: ఆర్థిక ఇబ్బం దులతో ఉరేసుకొని ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండ లంలోని చోటు చేసుకున్నది. ఎస్సై శంషొద్దీన్ తెలిపిన వివ రాల ప్రకారం.. మండలంలోని సిరుసనగండ్లకు చెందిన జింకల లక్ష్మణ్ (26) మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని విగత జీవిగా పడి ఉన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చూడగా అప్పటికే మృతి చెందాడని గుర్తించారు. గతంలో రోడ్డు ప్రమాదంలో గా యపడిన లక్ష్మణ్ గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధ ప డుతున్నాడు. దీంతో కుటుంబ పోషణ భారమై మాన స్థాపానికి గురై ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డిన్నట్లు చెప్పారు. మృతుడి తండ్రి సాలయ్య బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## అదుపుతప్పి కారు బోల్తా: ఇద్దరికి గాయాలు

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 30: మండలంలోని నడింపల్లి వై జంక్షన్ వద్ద కారు అదుపు తప్పి బోల్తాపడిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. వివరాలిలా.. ఓ కారు అ దుపు తప్పి బోల్తా పడపడంతో అందులో ప్రయా ణిస్తు న్న ఇద్దరికి గాయాల య్యాయి. హైదరా బాద్ నుంచి అచ్చం పే టకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. స్థానికులు గమనించి అద్దాలను పగుల గొట్టి వారికి బయ టకు తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

## చికిత్స పొందుతూ అటవీ శాఖ ఫైర్ వాచర్ మృతి

లింగాల, ఏప్రిల్ 30: మండలంలోని పుల్లయ్యపల్లి చెంచు పెంటకుచెందిన అటవీ శాఖ ఫైర్ వాచర్ తోకల సలేశ్వరం (28) చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన బుధవా రం చోటు చేసుక్నుది. ఎస్సై వెంక టేశ్వర్లు గౌడ్ తెలిపిన కథ నం ప్రకారం.. తోకల రవి అన్నయ్యతో కలిసి సలేశ్వరం డ్యూటీలో భాగంగా ఈనెల 28న అటవీ ప్రాంతానికి వెళ్లి అదేరోజు రాత్రి 8గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చినట్లు తెలిపారు. ఆహారం కొసం ఇంటిలో ఉన్న సజ్జపై సెల్ఫ్ ఎక్కి తీసుకొవ డానికి ప్రయ త్నిం చగా ప్రమాదవశా త్తు కాలు జారి కింద పడడంతో తలకు బల మైన గాయమై నట్లు తెలిపారు. 29న హైదరా బాద్‌లోని ఉస్మానియా ద వా ఖానకు తరలించగా అక్కడి వైద్యులు పరీక్షిం చగా మృతి చెందినట్లు నిర్ధారించినట్లు తెలి పారు. మృతుడి అన్న రవి ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.

## దశదినకర్మలో పాల్గొన్న గువ్వల

బల్మూరు, ఏప్రిల్ 30: మండలంలోని కొండనా గులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు చింత చందు తల్లి ఇటీవల మృతిచెందారు. బుధవారం ఆమె దశదిన కర్మలో బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు పాల్గొన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించా రు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. నాయకులు వెంకటయ్య, మనో హర్, శివ, ముస్తాక్, శ్రీను, నిరంజన్, శ్రీశైలం, హుస్సేన్, రాకేశ్ ఉన్నారు.

## పాఠశాల హెచ్‌ఎంలతో సమావేశం

తిమ్మాజిపేట, ఏప్రిల్ 30: మండల కేంద్రంలో బుధవా రం ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో ఎంఈవో సత్యనా రాయ ణశెట్టి సమావేశం నిర్వ హించారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల యుని ఫాంల కోసం బట్ట రావ డంతో వాటిని కుట్టిం చేదుకు హెచ్‌ఎంలతో చర్చించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళ సంఘాలకు, ఆ గ్రామ పాఠశాల విద్యార్థుల యునిఫాం కుట్టే బాధ్యతలను అప్పగించినట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో సీసీ నాగరాజు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ధృవీకరణ

అమ్రా బాద్, ఏప్రిల్ 30: మండలంలోని వెంకటేశ్వర్ల బా విలో అర్హులైన వారికి అంది స్తున్న ఇండ్లను ఎంపీడీవో జగ దీశ్వర్ పరిశీలించారు. అర్హుల పేర్ల జాబితాను పరిశీలించి అన్ని రకాల పేపర్లను ధ్రువీకరించారు.ఏపీవో రఘు, పం చాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామ స్తులు దివాకర్, అంబనా రాయణ, నిరంజన్, రాంబాబు పాల్గొన్నారు.